## హోటల్‌లోకి దూసుకెళ్లిన కారు-తప్పిన ప్రమాదం

**సంగారెడ్డి, ఆగస్టు 8, ప్రభాతవార్త:**
నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసుకున్న హోటల్‌లోకి కారు దూసుకుపోయిన సంఘటన మంగళవారం సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం...
పట్టణంలోని పోలీసు ఠాణాకు ఎదురుగా శ్రీ లక్ష్మీ నరసింహ హోటల్‌ను నియమ నిబంధనలకు విరుద్ధంగా నెలకొల్పారు. పోలీసు ఠాణాకు ఎదురుగానే నిబంధనలు ఉల్లగించి హోటల్ నిర్వహిస్తున్నా పోలీసులు అభ్యంతరం చెప్పకపోవడం పట్ల ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. హోటల్‌లోకి కారు దూసుకుపోయిన సమయంలో హోటల్‌లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని చెప్పవచ్చు. జాతీయ రహదారిపై, పోలీసు ఠాణాకు ఎదురుగా నిబంధనలు ఉల్లగించి ఏర్పాటు చేసిన హోటల్‌పై, అందుకు వత్తాసు పలుకుతున్న అధికారులు, నాయకులపై చర్యలు తీసుకోవాలని పట్టణంతో పాటు మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## హకీంపేట బిటి రోడ్డుకు
## రూ.2 కోట్ల 10 లక్షల నిధులు మంజూరు

**వెల్దుర్తి, ఆగస్టు 8 ప్రభాతవార్త:**
మాసాయిపేట మండల పరిధిలోని హకీంపేట జెడ్పీ రోడ్డుకు రూ.2 కోట్ల 10 లక్షల రూపాయల మంజూరు పత్రాలను మంగళవారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మదన్‌రెడ్డి జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డిలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంత కాలం నుండి హకీంపేట గ్రామస్థులు రోడ్డుతో ఇబ్బందులు పడుతున్నారని, దీంతో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి 2 కోట్ల 10 లక్షలు విడుదల చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ రోడ్ల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాసాయిపేట సర్పంచి మధుసూదన్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మడల పార్టీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, స్థానిక ఎంపీటీసీ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

## లక్ష్యం వారీగా గొర్రెల పంపిణీ జరపాలి
### జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమానికి గొర్రెలు తీసుకురావడానికి జిల్లా అధికారులతో కూడిన 3 ప్రత్యేక కమిటీలను వేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ తెలిపారు. కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా పశుసంవర్ధక శాఖ, 3వ ప్రత్యేక కమిటీ అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. గొర్రెల కొనుగోలు కోసం వెళ్లే వాహనంలో జిల్లా స్పెషల్ అధికారి, అసిస్టెంట్, లబ్దిదారుడు, డ్రైవర్, రాష్ట్రం నుంచి ఇద్దరు వెటర్నరీ డాక్టర్లు కలిసి గొర్రెల నిమంధనలకు అనుగుణంగా ఎంపిక చేసుకొని జాగ్రత్తగా తీసుకుని వచ్చి లబ్దిదారునికి అందజేయాలన్నారు. ఈలాబ్ పోర్టర్ రిజిస్ట్రేషన్‌లో పేర్లు వచ్చిన వారినే పరిగణనలోకి తీసుకోవాలన్నారు. తెలంగాణ గొర్రెల, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ జారీచేసిన పుస్తకంలోని అంశాలను అధికారులు అర్థం చేసుకొని గొర్రెల పంపిణీ ఎలా చేయాలో క్లుప్తంగా తెలుసుకొని జిల్లాలో అనుకున్న లక్ష్యం వారిగా పంపిణీ జరపాలని అధికారులను అదేశించారు. అధికారులకు ఏవైనా సందేహాలు వస్తే జిల్లా పశుసంవర్ధశాఖలో ఏర్పాటు చేసిన హెల్ప్ సెంటర్‌కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి జగత్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

### గ్రామ పంచాయతీల ఆదాయం పెంచేందుకే
## సంపద వనాల ఏర్పాటు
### -జిల్లా కలెక్టర్ రాజర్షిషా


మొక్కలు నాటి నీరు పోస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**కొల్చారం, ఆగస్టు 8 ప్రభాతవార్త:** వన సంపద వనాల ద్వారా గ్రామ పంచాయితీలకు ఆదాయం చేకూర్చాలనే ఉద్దేశంతో సంపద వనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆగస్టు 15వ తేదీన ప్రతి గ్రామ పంచాయితీ పరిధిలో 750 మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం కొల్చారం మండలంలో కలెక్టర్ రాజర్షిషా అధికారులతో కలిసి పర్యటించారు. మండల పరిధిలోని వెంకటాపూర్, చిన్నఘనపూర్ గ్రామాల్లోని అటవీ ప్రాంతంలో వన సంపద వనాలను జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ వన సంపద వనాల కోసం జిల్లా వ్యాప్తంగా 70 స్థలాలను పరిశీలించామని, హరితహారంలో భాగంగా జిల్లాలో 36 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటి వరకు 75 శాతం పూర్తి చేశామని, ఆగస్టు 15వ తేదీన ప్రతి గ్రామ పంచాయితీ పరిధిలో 750 మొక్కలను నాటాలని సూచించారు. అంతకుముందు వెంకటాపూర్ గ్రామ సర్పంచి నెల్లి కిష్టయ్య కలెక్టర్ రాజర్షిషాను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమలో డీఆర్‌డీవో శ్రీనివాస్, సర్పంచి నెల్లి కిష్టయ్య, ఎంపీడీవో గణేష్‌రెడ్డి, పీఆర్ ఈఈ ఇర్ఫాన్, ఇరిగేషన్ ఈఈ సత్యనారాయణరెడ్డి, ఎఫ్ఆర్‌వో మనోజ్‌కుమార్, ఏపీవో మహిపాల్‌రెడ్డి, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాలలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఫ్లాగ్‌మార్చ్


చేర్యాల పట్టణంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ దృశ్యం

**చేర్యాల ఆగస్టు 8, ప్రభాతవార్త :** సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత ఆదేశాల మేరకు చేర్యాల పట్టణంలో మంగళవారం రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్ పాల్గొని మాట్లాడుతూ ఎప్పుడు, ఎక్కడైన మత ఘర్షనలు, శాంతి భద్రత సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే ఆ ప్రాంతానికి చేరుకుని అక్కడి పోలీసులకు సహాయ సహకారాలు అందించి బందోబస్తు నిర్వహించి ప్రజలకు మేమున్నామనే భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటి కమాండెంట్ నరేష్ కుమార్, చేర్యాల సిఐ సత్యనారాయణరెడ్డి, ఎస్సై భాస్కర్‌రెడ్డి, కొమురవెళ్ళి ఎస్సై నాగరాజు, మద్దూరు ఏఎస్సై జగదీశ్వర్, ఆర్ఏఎఫ్ ఇన్‌స్పెక్టర్లు డీఎస్ ముస్కర్, వీఏరావు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది, చేర్యాల సర్కిల్ పోలీస్ సిబ్బంది, 75మంది పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీగా రామాయపల్లి

**చిన్నశంకరంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శాలిపేట పంచాయతీ మదిర గ్రామమైన రామాయపల్లి గ్రామ పంచాయతీ మారడంతో ఆ గ్రామ ప్రజలు ఆనందంలో మునిగి తేలుతున్నారు. ఎన్నో సంవత్సరాలుగా గ్రామస్తులు ఎదురు చూస్తున్న కళ నేడు సహకారం అవ్వడంతో వారి ఆనందానికి అవదుల్లేవు. శాలిపేట మదిర గ్రామంగా ఉన్నప్పటికి ప్రత్యే పంచాయతీ ఏర్పాటు అయితేనే అందరి గ్రామాల వలే మా గ్రామానికి కూడ నిధులు వస్తాయని, పాన కూడ సులభతరంగా ఉంటుందని గ్రామస్తుల ఎదురుచూపులు నేటితో నిజమైంది. ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామపంచాయతీగా ప్రకటించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం వారంత ఏకమై కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభీషేకం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఏర్పాటుకు కృషిచేసిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు పట్లోరి మాదవికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల వ్యాప్తంగా 29 గ్రామ పంచాయతీలుండగా రామాయపల్లితో కలిపి 30 గ్రామాలుగా ఏర్పడ్డాయి. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రాజు, సర్పంచి పోచయ్య, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పూలపల్లి యాదగిరి యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, పోచయ్య, స్వామి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనే ప్రధాన లక్ష్యం
### ఎన్‌సిఓఆర్‌డి సమావేశంలో అదనపు కలెక్టర్, జిల్లా ఎస్‌పి


ఎన్‌సిఓఆర్‌డి సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్, జిల్లా ఎస్‌పి

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 8, ప్రభాతవార్త:**
జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ ఆర్‌డి మాధురి, జిల్లా ఎస్పీ ఎం.రమణకుమార్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని కలెక్టర్ కార్యాలయంలో ఎన్‌సిఓఆర్‌డి కో-ఆర్డినేటర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి రమణకుమార్ మాట్లాడుతూ నార్కోటిక్ అనేది దేశాన్ని పట్టి పీడిస్తోందని, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే మాదక ద్రవ్య నిర్మూలన జిల్లాగా మార్చవచ్చన్నారు. జిల్లాలో గంజాయి, ఎఐసిచం లాంటి మాదకద్రవ్యాల సాగు, రవాణను పూర్తిగా అరికట్టాలన్నారు. గంజాయి సాగు నివారణకు గ్రామ స్థాయి నుంచి పై అధికారి వరకు ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. గ్రామంలో గంజాయి సాగుచేస్తే ఆ గ్రామ అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ఫారెస్టు అధికారులు అడివిలో గంజాయి సాగు, నాటు సారతయానికి అడ్డుకోవాలని సూచించారు. గంజాయి సాగుచేస్తే భూమిని సీజ్‌చేసి ప్రభుత్వానికి అప్పగించడంతోపాటు ప్రభుత్వపథకాలను ఆపేయడం జరుగుతుందన్నారు. మెడికల్ దుకాణాల్లో ప్రభుత్వ నిషేధిత, అనుమతులు లేని డ్రగ్స్ అమ్ముతున్నారో పరిశీలించాలని ఆరోగ్య శాఖ అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. విద్యాసంస్థ పరిసరాల్లో వివిధ రూపాల్లో డ్రగ్స్ అమ్ముతుంటారని, అమ్మకాలను అడ్డుకుంటూ విద్యార్థులు చెడుదారి పట్టకుండా చూసుకోవాలని వివరించారు. జిల్లా వ్యాప్తంగా గడిచిన రెండు సంవత్సరాల్లో 41వేల 244 కిలోల ఎండు గంజాయిని, 1450 గంజాయి మొక్కలను సీజ్, ధ్వంసం చేసినట్లు గుర్తు చేశారు. మాదక ద్రవ్యాల నిర్మూలను పోలీసు అధికారులు ఆయా శాఖల అధికారులకు రౌండ్ ద క్లాక్‌గా సహకారం అందిస్తారన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ గాయత్రి, డిఆర్‌డిఓ నగేష్, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ గాయత్రీ దేవి, వ్యవసాయ అధికారి శ్రీనివాస్ ప్రసాద్, నారాయణఖేడ్ ఎఫ్ఆర్ఓ చంద్రశేఖర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డ్రగ్ ఇన్స్‌పెక్టర్ రవి కిరణ్, ఆయా శాఖల అధికారులు జానయ్య, జియస్‌టి వెంకటేశం, రమేష్‌కుమార్, రఘు, పురుషోత్తం, వెంకట్‌రెడ్డి, రమేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలి
### మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, ఆగస్టు 8 ప్రభాతవార్త:**
జిల్లాలోని నర్సాపూర్ నియోజకవర్గంలో రెండవ దశ దళితబంధు పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో తహసీల్దార్లు, మండల పరిషత్ అధికారులతో రెండవ దశ దళితబంధుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈన్ని ఎస్సీ కుటుంబాలకు ఎంపిక ప్రకారం తగిన ఆదాయాన్ని పెంచే స్వయంసహాయక వ్యాపారాన్ని స్థాపించడానికి 100 శాతం గ్రాంట్, సబ్సిడీగా ప్రతి ఎస్సీ కుటుంబానికి రూ.10 లక్షల చొప్పన ఒకేసారి మూలధన సహాయం అందించబడుతుందని అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో రెండవ దశ దళితబంధు పథకం లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని క్షేత్ర స్థాయి అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో ముందు రోజు టాంటాం చేయాలన్నారు. గ్రామ దళిత వాడలో సర్వే పూర్తి చేసి జనాభా ప్రాతిపదికన అందరికీ లబ్ధి చేకూరేలా సర్వే నిర్వహించాలన్నారు. గ్రామంలోని దళిత వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎస్సీ లబ్దిదారులను ఎంపిక చేసి గ్రామ పంచాయితీ నోటీసు బోర్డులో పెట్టాలన్నారు. ఒకే గ్రామంలోని యూనిట్స్ వారిగా దళితబంధు లబ్దిదారులను ఒకరిని డ్రా ద్వారా ఎంపిక చేయాలని పేర్కొన్నారు. రెండవ దశ దళితబంధు పథకంలో లబ్ధి పొందని వారికి మలిదశ పొందే అవకాశం ఉందని, దళితబంధు పథకం నిరంతర కార్యక్రమమని తెలిపారు. ఆందోల్, నారాయణఖేడ్, మెదక్ నియోజకవర్గాల్లో దళితబంధు పథకం క్రింద లబ్ధిదారులుగా ఎంపికైన లబ్ధిదారులకు అవగాహన సదస్సులను ప్రజాప్రతినిధుల సమన్వయంతో ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, జెడ్పీ సీఈవో శైలేష్, పీడీ డీఆర్‌డీఏ శ్రీనివాస్, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి విజయలక్ష్మీ, మున్సిపల్ కమీషనర్ జానకిరామ్‌సాగర్, తహశీల్దార్లు, మండల పరిషత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


అన్నారంలో ఇంటింటికి కాంగ్రెస్‌లో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు తిరుపతిరెడ్డి

## రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అధికారం ఖాయం
### -డిసిసి అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

**పాపన్నపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త:** వచ్చే శాసనసభ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు అధికారాన్ని కట్టబెట్టేందుకు సిద్దంగా ఉన్నారని డిసిసి అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. మెదక్ ఆత్మగౌరవయాత్రలో భాగంగా మంగళవారం అన్నారం గ్రామంలో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలు పద్మాదేవేందర్‌రెడ్డికి అవకాశం కల్పించిన అభివృద్ధి పనులు చేపట్టడంతో ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు 2లక్షల పంట రునాలను ఏకకాలంలో మాఫీ చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్టీ, ఎస్సీలకు అందుబాటులో ఉండే పార్టీ అన్నారు. 5 వందల రూపాయలకే వంట గ్యాస్ సిలెండర్‌ను అందచేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేసే సంక్షేమ పథకాలు, చేపట్టే అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షులు గోవింద్ నాయక్, పల్లె రాంచందర్‌గౌడ్, గఫర్, సల్మాన్ రాజు, ఇస్మాయిల్, దాస్, సలీం, సంతోష్, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలి
### -కొల్చారం రైతు ఆగ్రోస్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**కొల్చారం, ఆగస్టు 8 ప్రభాతవార్త:** కొల్చారంలో కలెక్టర్ రాజర్షిషా మంగళవారం పర్యటించారు. రైతు ఆగ్రోస్ సేవా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి మేకల గోవింద్, కౌడిపల్లి ఏడీఏ పుణ్యవతిలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు సకాలంలో ఎరువుల వస్తున్నాయా, బయోమెట్రిక్ విధానం ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి రైతులకు కొనుగోలు చేసిన వెంటనే రసీదు ఇవ్వాలని సూచించారు. ఎరువల ధరల పట్టికను, స్టాక్ రిజిష్టర్లను పరిశీలించారు. యూరియా కొరత ఉందని తెలపడంతో వెంటనే సంబంధిత అధికారులతో కలెక్టర్ రాజర్షిషా ఫోన్‌లో మాట్లాడి ఎరువులు తెప్పించాలని ఆదేశించారు. రైతు ఆగ్రోస్ సేఠ కేంద్రం నిర్వాహకులు కమ్మరి దశరథం యూరియాతో పాటు వ్యవసాయానికి సంబంధించి మందులకు ముందే డీడీ తీసి పంపినట్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కొల్చారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆంగ్ల బోధన ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. పాఠశాల కాంప్లెక్స్‌లో మన ఊరు మన బడి క్రింద మజూరైన డైనింగ్ హాల్, అదనపు తరగతి గదులు, మూత్రశాలల పనులు కొంత పూర్తయినప్పటికీ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పాఠశాల కమిటీ చైర్మన్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలకు వస్తున్న అక్షయ పాత్ర మధ్యాహ్న భోజనం రుచిగా ఉండటం లేదని, పిల్లలు ఇంటి నుండి టిఫిన్ తీసుకువస్తున్నారని కలెక్టర్ రాజర్షిషా దృష్టికి తీసుకెళ్లగా, సమస్యను వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మేకల గోవింద్, కౌడిపల్లి ఏడీఏ పుణ్యవతి, జిల్లా విద్యాధికారి రాధాకిషన్, మండల విద్యాధికారి నీలకంఠం, మండల వ్యవసాయ అధికారి శ్వేత, ఇంచార్జి తహశీల్దార్ కిషోర్, ఆర్ఐ ప్రభాకర్, స్థానిక సర్పంచి కరెంట్ ఉమాది రాజాగౌడ్, ఉపసర్పంచి చెన్నయ్య, వార్డుసభ్యులు మహమ్మద్, బండి శ్రీనివాస్, పాఠశాల చైర్మన్‌లు గుండు లక్ష్మీనారాయణ, కుమ్మరి నాగరాజు, పంచాయితీ రాజ్ ఏఈ ఇర్ఫాన్, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్ ఏఈలు, పాఠశాల ఉపాధ్యాయులు, మండల ప్రజా పరిషత్ జూనియర్ అసిస్టెంట్ రాకేష్‌గౌడ్, గ్రామ కార్యదర్శి అంజయ్య, నాగేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 18 వరకు మద్యం దుకాణాలకు అప్లికేషన్ల స్వీకరణ

- 21న జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో డ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు
- కొత్త దుకాణాల లైసెన్స్ డిసెంబర్ 1 నుంచి ప్రారంభం
- ఉమ్మడి మెదక్ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్


మాట్లాడుతున్న హరికిషన్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
రాష్ట్రంలో 2023-25కు ప్రభుత్వం 2,600 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదల చేసిందని ఒక్కరూ ఎన్నైనా అప్లికేషన్ దాఖాలు చేసి డ్రా ద్వారా మద్యందుకాణాలను పొందవచ్చునని ఉమ్మడి మెదక్‌జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జె.హరికిషన్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయం లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 4 నుంచి 18 సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలకు అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క అప్లికేషన్‌కు రూ.2 లక్షల ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. మద్యం దుకాణాలలో గౌడకులస్తులకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం దుకాణాలకు రిజర్వేషన్లు కల్పించినట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లాలో 93 దుకాణాలకు గానూ జిల్లాకలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ ఆధ్వర్యంలో ఎస్సీలకు 9, గౌడ కులస్తులకు 16 డ్రా ద్వారా కేటాయిం చడం జరిగిందన్నారు. ఆగస్టు 1 వరకు 21 ఏళ్ల నిండిన ప్రతిఒక్కరూ మద్యం దుకాణాలకు అప్లికేషన్ చేసుకోవచ్చునని తెలిపారు. 2003-25 మద్యం పాలసీలో టర్నోవర్ లిమిట్ 10 రేట్లకు పెంచడం జరిగిందని గతంలో 7 రేట్లు ఉండేదన్నారు. టర్నో వర్ లిమిట్ లిఫ్టింగ్ జరిగాక విధించే ప్రివిలేజ్ ఫీజు 13.6 శాతం నుంచి 10 శాతకు తగ్గించడం జరిగిందన్నారు. ఈఎండి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. గతంలో 4 వాయిదాలలో చెల్లించే వారని కానీ నేడు 6 సులభతర వాయిదాల్లో చెల్లించే అవకాశం ఉందన్నారు. మద్యం దుకాణాలలో గతంలోకంటే ఈసారి ఎక్కువగా లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం దుకాణాలు పొందిన వారి లైసెన్స్‌లు నవంబరు 30 వరకు పని చేస్తా యని 2003-05కుగానూ దుకాణాలు దక్కించుకున్న వారు డిసెంబర్ 1 నుంచి కొత్త దుకాణాలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. సిద్దిపేట జిల్లాకు చెందిన మద్యం దుకాణాల కేటాయింపు డ్రాను ఈనెల 21న విపంచి కళానిలయంలో చేపట్టడం జరుగుతుందన్నారు. మద్యందుకాణాలకు అప్లికేషన్లు చేసుకోవడం చాలా సులభతరంగా చేయడం జరిగిం దన్నారు. మద్యం దుకాణాల అప్లికేషన్లపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఇతర వ్యాపా రులు చేసుకునే వారు సైతం మద్యం దుకాణాలకు అప్లికేషన్లు పెట్టుకొని డ్రాద్వారా దుకాణాలను పొంద వచ్చునని తెలిపారు. గత ఏడు జిల్లాలో మద్యం దుకాణాల అప్లికేషన్లద్వారా రూ.35 కోట్ల అదాయం వచ్చిందని వివరించారు. మద్యం వ్యాపారంపై అసక్తిగల వారు రూ. 2లక్షల ఫీజు చెల్లి ంచి అప్లికేషన్లు చేసుకోవాలన్నారు. సమావేశంలో డిపిఈఓ శ్రీనివాస మూర్తి, బ్రహ్మానందరెడ్డి, ఎస్‌హెచ్ఓలు ఏ.శ్రీనివాస్, మహేంద్రకుమార్, గాయత్రి, పవన్, డిటిఎఫ్ సీఐ శ్రీధర్ పాల్గొన్నారు.


మాట్లాడుతన్న విజయ్‌కుమార్

## 10న బిజెపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
### జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్‌కుమార్

**మెదక్ అర్బన్, ఆగస్టు 8 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్ కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10వ తేదీన మెదక్ జిల్లా కేంద్రంలో ఉమ్మడి మెదక్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో సాయి బాలాజీ గార్డెన్ నుండి రాందాస్ చౌరస్తా వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ రావడం జరుగుతుందన్నారు. దేశంలో మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం 4 కోట్ల ఇండ్లు కట్టిస్తే తెలంగాణలో తొమ్మిది సంవత్సరాలైనా కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టివ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కేసీఆర్ మాత్రం తనకోసం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పది ఎకరాల్లో ఇల్లు కట్టుకున్నారని, ప్రతి నియోజకవర్గంలో క్యాంపు ఆఫీసులు కట్టుకున్నారన్నారు. పార్టీ భవనాల కోసం బీఆర్ఎస్‌కు 11 ఎకరాలు, కాంగ్రెస్‌కు 10 ఎకరాలు కేటాయించారని, పేదలకు ఇండ్లు కట్టాలంటే మాత్రం స్థలం లేదా అని ప్రశ్నించారు. ఇళ్లు లేని నిరుపేదల కోసం ఎన్ని ఇండ్లు కట్టినా ఆర్థిక సహాయం అందించడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం సిద్ధంగా ఉంటే కేసీఆర్ ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్యం చేస్తూ తెలంగాణలో పేదలకు ఇండ్లు కట్టకుండా ఆలస్యం చేస్తుందన్నారు. తెలంగాణ మార్పు రావాల్సిన అవసరం ఉందని, పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందే వరకు బీజేపీ పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ఎక్కలదేవి మధు, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బక్కవారి శివ, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజు, పట్టణ మోర్చా అధ్యక్షురాలు ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## 10న జరిగే తపస్ ధర్నా విజయవంతం చేయాలి
### -తపస్ జిల్లా అధ్యక్షుడు జిడ్డి ఎల్లం


తపస్ ఉపాధ్యాయ ఉద్యమ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 8 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో తపస్ ఉపాధ్యాయ ఉద్యమ కరపత్రాన్ని తపస్ జిల్లా అధ్యక్షుడు జిడ్డి ఎల్లం మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలైన సీపీఎస్ రద్దు, జీవో 317 బాధితులకు అన్యాయం, పీఆర్సీ కమిటీ ఏర్పాటు, భాషా పండితులు, పీఈటీల ఉన్నతీకరణ, మోడల్ స్కూల్ అధ్యాపకుల సమస్యల సాధన, కేజీబీవీ ఉద్యోగుల, గురుకుల పాఠశాల అధ్యాపకుల మొదలైన సమస్యల సాధనకై ఆగస్టు 10న మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే తపస్ ధర్నాకు జిల్లాలోని అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నర్సింలు, మధుమోహన్, ఉపాధ్యాయులు వెంకటేష్, వీరేందర్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల టెండర్ల ప్రక్రియ ప్రారంభం

**సంగారెడ్డి, ఆగస్టు 8ప్రభాతవార్త:** నారాయణఖేడ్ ప్రాంతంలో మద్యం దుకాణాలను నడిపేందుకు దరఖాస్తులు చేసుకోవాలని ఎక్సైజ్ సిఐ మహేష్ ఒక ప్రకటనలో కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నారాయణఖేడ్ తాలుకా పరిధిలోని మొత్తం 13 మద్యం దుకాణాలకు టెండర్లకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. నారాయణఖేడ్ పట్టణంలో 4, నిజాంపేటకు 1, మాసాన్‌పల్లికి 1, సిర్గాపూర్‌కు 1, తడ్కల్‌కు1, కరస్‌గుత్తిలో 1, మనూరులో 1, న్యాల్‌కల్ మండలానికి 2, గంగ్వార్‌చౌరస్తాలో 1, కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. కాగా నూతన మండల కేంద్రమైన నిజాంపేటకు గౌడ్స్‌కు, గంగ్వార్ చౌరాస్త దుఖాణం కొరకు గౌడ్స్‌కు రిజర్వేషన్ కేటాయించడం జరిగిందన్నారు. దరఖాస్తులను ఈనెల 4వ తేది నుంచి ప్రారంభమై ఈనెల 18వ తేది వరకు పూర్తి చేసిన దరఖాస్తులు సంగారెడ్డిలోని జిల్లా కార్యాలయంలో అందజేయాలని ఆయన సూచించారు. పూర్తిచేసిన దరఖాస్తులను ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో అందజేసి ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంగారెడ్డి పేరున రూ.2 లక్షలు డీడీలు తీసి దరఖాస్తుతో అందజేయాలని ఆయన అన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 21వ తేది జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని జేఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో డ్రా ద్వారా మద్యం దుకాణాలు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సీఐ. మహేష్ తెలిపారు.

## బిఆర్ఎస్ నేతల జేబులు నింపేందుకే దళిత బంధు
### -అఖిలపక్ష నాయకులు నిరసన గళం

**సంగారెడ్డి, ఆగస్టు 8, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నాయకుల జేబులు నింపేందుకే దళితబంధు పథకాన్ని అమలు చేస్తున్నారని, అణగారిన వర్గా దళితులకు అన్యాయం చేయడమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన చేస్తోందని తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు తుల్జారెడ్డి మండిపడ్డారు. మంగళవారం సదాశివపేట పట్టణంలోని బహుజన సేన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు డప్పురాజు అధ్యక్షతన దళిత బందు పథకం ఎంపికలో జరుగుతున్న అక్రమాలపై అఖిల పక్ష పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన దళితులకు దళిత బంధు మంజూరు కాలేదని విచారం వ్యక్తం చేశారు. అర్హులైన దళితులకు దళిత బందు అందేందుకు ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఆర్ లక్ష్మి, ఏఐటీయుసి జిల్లా నాయకులు శంకరప్ప, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అయ్యప్ప స్వామి జనసేన నాయకులు ఆదయ్, శ్రీకాంత్, సుదర్శన్, వైస్ఆర్‌టిపి నాయకులు మల్లేశం, సిసిఐ నాయకులు వినోద్, రమేష్, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.


దళితబంధు అక్రమాలపై ధ్వజమెత్తిన అఖిల పక్ష నాయకులు

## కాచిగూడ స్లాటర్ హౌస్ కమేలా కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి



డిప్యూటీ మేయర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న కబేలా అసోసియేషన్ ప్రతినిధులు

తార్నాక, ఆగస్టు 8 ప్రభాతవార్త: కాచిగూడ కమేలాలో కాంట్రాక్టర్ అక్రమ వసూళ్లతో పాటు వ్యాపారులపై చేస్తున్న వేధింపులను ఆపాలని కాచిగూడ స్లాటర్ హౌస్ కమేలా అసోసియేషన్ ప్రతినిధులు తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మోతె శోభన్ రెడ్డిలకు వినతిపత్రాన్ని అందజేశారు. కమేలా కాంట్రాక్టర్ సయ్యద్ బషీర్ హుస్సేన్ పై చర్యలు తీసుకోవాలని ఆయన వేదింపులు ఎక్కువ ఉన్నాయని వారు వినపతిపత్రంలో పేర్కొన్నారు. ఎన్నో ఏండ్లుగా ఇక్కడి కమేలాలో వ్యాపారం చేస్తున్నామని ఇలాంటి కాంట్రాక్టర్‌ను ఎన్నడు చూడలేదన్నారు. ఆయన ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అక్రమంగా ఎక్కువ డబ్బులు వసూలు చేస్తూ తమను తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నాడని వారు వాపోయారు. కాంట్రాక్టర్ భారి నుంచి తమను విముక్తి కల్పించాలని డిప్యూటీ మేయర్‌ను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అద్యక్షుడు రమేష్ కుమార్, జాయింట్ సెక్రటరీ రఘునాథ్, సెక్రటరీ రాంమోహన్, ఎండి బాబు, ఎండి.రయిస్, ఎండి ఇమ్రాన్, ఎస్.కె.ప్రదీప్, సోహబ్ తధితరులు పాల్గొన్నారు.

## ఐక్యమత్యంగా ఉంటేనే హక్కులను సాధించుకుంటాం

**బీసీ కులసంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు కాటం నర్సింహ్మా యాదవ్**



సమావేశంలో పాల్గొన్న బీసీ కులసంఘాల ప్రతినిధులు

మెహిదీపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త : బీసీలు ఐక్యమత్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని బీసీ కులసంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు కాటం నర్సింహ్మా యాదవ్ అన్నారు. బీసీ కులసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కార్వాన్‌లోని శ్రీకృష్ణ భవన్‌లో బీసీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాటం నర్సింహ్మాయాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో అత్యధికంగా జనాభా కలిగినవారు బీసీలేనని, అయినా బీసీ హక్కులను సాధించుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు రాజ్యాధికారం దక్కాలంటే ఐక్యమత్యం ఒక్కటే మార్గమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు చెందిన ప్రజాప్రతినిధులు అధికార పార్టీకి దాసోహం అంటూ వ్యవహరిస్తున్నాస్తూ ఉంటున్నారని, ప్రజాప్రతినిధులగా ఎన్నికైనా వారు బీసీల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, గ్రంథాలయ మాజీ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్, కార్వాన్ యాదవ సంఘం అధ్యక్షులు బోడి అశోక్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి అన్నా యాదవ్, కురుమ సంఘం ప్రతినిధి దేవర శ్రీనివాస్, బీసీ కులసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బుద్వేల్ ప్రభుత్వ భూముల వేలాన్ని నిలిపి వేయాలి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బుద్వేల్ ప్రభుత్వ భూములను ఈ నెల 10వ తేదీన వేలం వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రభుత్వం తీరు మారకుంటే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణ పాఠం చెప్పనున్నారని జిహెచ్ఎంసి కౌన్సిల్ విప్,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.కాటేదన్‌లోని బిజెపి పార్టీ కారా ్యలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములను వేలం వేయ వద్దని నిరసన వ్యక్తం చేయటానికి వెళ్ళకుండ తనను ముందస్తుగా పోలీసులు హౌస్ అరెస్ట్ చేయటం ఎంత వరకు సమంజసమని తెలిపారు.ఒక ప్రక్క వేల కోట్ల విలువైన భూములను ప్రభుత్వం అమ్ముకుంటూనే,మరో వైపు ప్రస్తుతం ఉన్న ధర ప్రకారం 1100 కోట్ల రూపాయల విలువైన కోకాపేట్‌లోని 11 భూమిని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం కోసం కేవలం 33 కోట్ల రూపాయలకు ముఖ్యమంత్రి కేటాయించారని ఆయన తెలియజేశారు.కోకాపేట్ భూముల అమ్మకం వెనుక పెద్ద కుంభకోణం ఉన్నట్టు ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులు అడికే జనార్దన్,బిజెపి నాయకులు బుచ్చిరెడ్డి,రావుల భాస్కర్,ఎన్నా శ్రీనివాస్‌రెడ్డి,టి.చిన్న,శ్రీ కాంత్ రెడ్డి,బబ్లూతో పాటు పలువురు పాల్గొన్నారు.

## హరితహారంలో ప్రజలందరూ భాగస్వాములవ్వాలి

**బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్**



బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో ఇంటింటికి తిరిగి మొక్కలు పంపిణీ చేస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్

నార్సింగి, ఆగస్టు 8 ప్రభాతవార్త : హరితహారంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మేయర్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీల్లో కార్పొరేటర్ క్యాతం పద్మావతి పాపయ్య యాదవ్‌తో కలిసి ఇంటింటికి తిరిగి మొక్కలు పంపిణీ చేశారు. పూలు,ఔషధ,పళ్ల మొక్కలు మహిళలకు అందజేసి మూడేళ్లు వీటిని సంరక్షిస్తే మీకు జీవితాంతం ప్రాణ వాయువును, పూలను, పళ్లను ఉచితంగా ఇస్తాయని మహేందర్‌గౌడ్ తెలిపారు. పూర్వం ప్రతీ ఇంటి ముందు వేప, మేడి చెట్లు, మల్లే, బంతి, చామంతి పూల మొక్కలు కరివేపాకు, జామ, మునగ, బచ్చల, బీర, కాకర, టమాట, వంకాయ, మిరప వంటి కూరగాయల మొక్కలు పెంచుకునే వారన్నారు. ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలను పెంచి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. ఎక్కడ చెట్లు ఎక్కువగా ఉంటే అక్కడే వర్షాలు అధికంగా కురిసి, జలాశయాలు నిండి, పంటలు పుష్కలం గా పండుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పాపయ్య యాదవ్,

## రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలి



వెంగళరావునగర్ నలంద స్కూల్‌లో రోడ్డు భద్రత ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎసిపి శంకరరాజు

యూసుఫ్‌గూడ, ఆగస్టు 8, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతతో పాటు ట్రాఫిక్ నియమ నిబందనలను తప్పనిసరిగా పాటించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ అసిస్టెంట్ కమీషనర్ జి.శంకరరాజు అన్నారు. మంగళవారం వెంగళరావునగర్‌లోని నలందా హైస్కూల్‌లో రోడ్డు భద్రత ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్కూల్ విద్యార్థులకు కాలేజి విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాంగ్‌రూట్‌లో వెళ్ళడం సెల్‌ఫోన్ డ్రైవింగ్ ట్రిబుల్ డ్రైవింగ్, పాదచారులు జీబ్రాక్రాసింగ్ వద్ద వెళ్ళేటపుడు వాహనాదారులు వాహనాలు అపాలన్నారు.ఇవేకాకుండా ట్రాఫిక్ పోలీసులు ఏవిధంగా రోడ్లపై ట్రాఫిక్ నియంత్రణలు చేస్తారు. వాటి గురించి కూడా చెప్పడం జరిగింది. యువత వాహనాలు అతివేగంతో ట్రాఫిక్ నియమాలు తెలియక నడిపితే ఇతరులకు ఆక్సిడెంట్‌లు చేసి ప్రాణ, ఆస్థినష్టాలు సంభవిస్తున్నాయన్నారు.శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కె.ఎం.ప్రతాప్**



భగత్‌సింగ్‌నగర్ వాసులతో బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు కె.ఎం.ప్రతాప్ తదితరులు

కుత్బుల్లాపూర్, ఆగస్టు8 ప్రభాతవార్త : ప్రజాక్షేత్రంలో నిరంతరం శ్రమిస్తేనే గుర్తింపు లభిస్తుందని భారతరాష్ట్రసమితి రాష్ట్ర నాయకులు కె.ఎం.ప్రతాప్ అన్నారు. గాజులరామారం సర్కిల్ భగత్‌సింగ్‌నగర్ నుండి వచ్చిన అభిమానులతో కలిసి ఆయన మంగళవారం ప్రసంగించారు. ఇటీవల కె.ఎం.ప్రతాప్ ఆరోగ్యరీత్యా జరిగిన చికిత్స అనంతరం వచ్చిన అభిమానులను ఉద్దేశించి మాట్లాడారు. భగత్‌సింగ్‌నగర్ వంటి మురికివాడలలో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రజలు సంఘటితంగా ఉండి పోరాడాలని సూచించారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా ప్రజల స్థితిగతులు మారాలంటే ప్రజల్లో చైతన్యం ఒక్కటే మార్గమన్నారు. బస్తీలో రోడ్లు, డ్రైనేజీ, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం వంటి అనేక సమస్యల పరిష్కారంలో ప్రజల సంఘటితమే విజయానికి కారణమైందన్నారు.ఈసందర్భంగా దళితసంఘ నాయకులు మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడి వారి సమస్యలను పరిష్కరిస్తూ నిరంతరం ప్రజలకోసం శ్రమించే నాయకులు కె.ఎం.ప్రతాప్ అనికొనియాడారు. కార్యక్రమంలో భగత్‌సింగ్‌నగర్ దళితసంఘ గౌరవ అధ్యక్షులు కె.భూమయ్య, ప్రధానకార్యదర్శి బీచుపల్లిరాజు, కార్యనిర్వాహక కార్యదర్శి రాజు, కార్యవర్గ సభ్యులు చిట్యాల యాదగిరి, ఇరుగుజాన్, రమేష్, యాదగిరి, చారి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పంపిణీ



లక్ష్మి కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల చెక్కును అందిస్తున్న కాలేరు వెంకటేష్

హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఒక మహిళ కుటుంబానికి సిఎం రిలీఫ్ నుంచి ఒక లక్ష రూపాయల చెక్కును అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అందజేశారు. గోల్నాక డివిజన్ కమలానగర్‌కు చెందిన పి.లక్ష్మి అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో గత కొన్ని రోజుల నుంచి చికిత్స పొందుతున్నారు. ఆమె సిఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ప్రభుత్వం ఆమెకు ఒక లక్ష రూపాయ లు ఫండ్ మంజూరు చేసింది. మంగళవారం గోల్నాకలోని క్యాంపు కార్యాలయంలో ఆమె కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కాలేరు లక్ష రూపాయల చెక్కును అందజేశారు.

## పనులలో నాణ్యత ఉండాలి: మహాలక్ష్మీరామన్‌గౌడ్



టేబుల్ డ్రైన్ పనులను పరిశీలిస్తున్న కార్పోరేటర్

హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: విఠల్‌వాడీలో ప్రారంభించబడ్డ టేబుల్‌డ్రైన్ పనులను మంగళవారం సంబంధిత అధికారులతో కలిసి హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ పరిశీలిం చారు. పనులు ప్రారంభించి నెలలు గడుస్తున్నప్పటికి ఇంకా పూర్తికాకపోడవం విచారకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పనులు అలస్యం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె చెప్పారు. 13 లక్షల రూపాయల ఖర్చుతో చేపట్టిన ఈ పనులలో నాణ్యత ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారుల సబిత, రాము, మహేష్, అర్జున్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విల్లంభులవలే దూసుకుపోవాలి

**అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) జాయింట్ డైరెక్టర్ డా.ఎం.చేతన**



విద్యార్థుల స్వాగత సభలో హ్యాండ్ బుక్ సిడిని ఆవిష్కరిస్తున్న చేతన

సైఫాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తూనే తగు లక్ష్యాలను ఎంచుకుని విల్లంభుల వలే ముందుకు దూసుకుపోవాలని అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) జాయింట్ డైరెక్టర్ డా.ఎం.చేతన పిలుపునిచ్చారు. విద్యార్థులు కలలు కనడానికి ఏలాంటి సరి హద్దులు లేవని, అయితే అవి ఉత్తమంగా, ఉన్నతంగా ఉండాలని సూచించారు. మంగళవారం నిజాం కళాశాలలో డిగ్రీలోని వివిధ కోర్సులలో మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు జరిగిన స్వాగత సభలో ఆయన ప్రసంగించారు. ఈ సభకు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.బీమా అధ్యక్షత వహించారు. ఇంటర్ పూర్తి చేసి డిగ్రీలో అడుగుపెట్టిన విద్యార్థులు స్వతంత్ర ఆలోచనల దిశగా ఉంటారని, ఈ నేపథ్యంలో ఒకవైపు విజ్ఞానాన్ని పొందుతూనే మరొకవైపు ఆటంకాలను ఆధిగమిస్తూ ఆశయం కోసం అంకితాభావంతో కృషి చేయాలని చేతన సూచించారు. ఓయూ యుజిసి డెవలప్‌మెంట్ అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ జి.మల్లేశం మాట్లాడుతూ జీవితం ఎంతో విలువైనదని, దీన్ని సాకారం చేసుకోవాలని, విద్యను ఒక ఆయుధంగా మలుచుకున్నప్పుడే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని చెప్పారు. ప్రొఫెసర్ బి.బీమా మాట్లాడుతూ 136 సంవత్సరాల చరిత్ర కలిగిన నిజాం కళాశాలలో విద్యార్థులు చేరడం అదృష్టమన్నారు. కళాశాలలో అన్ని రకాల వసతులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్-ప్రిన్సిపల్ డా.గంగాఉపేందర్‌రెడ్డి, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డా.ఎస్.రేణుక, డా.కవిత, డా.దీకొండ తిరుపతి, సిహెచ్ పరంధాములు, డా.మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

చిక్కడపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త: అధ్యాపకులు, సృజనాత్మకతను, బాధ్యతాయుతంగా విద్యా బోధన చేయడంలో ప్రాధాన్యత నివ్వాలని మెగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ డైరెక్టర్ డాక్టర్ రవి పి రెడ్డి అన్నారు. అవలీలగా బోధించే అంశాలపై దృష్టిని కేంద్రీకరించాలన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ డిగ్రీ కళాశాలలో 'సమర్ధవంతమైన బోధన' అంశంపై సదస్సు జరిగింది. సదసఉ్సలో కళాశాల డైరెక్టర్స్ డాక్టర్ కె.రత్న, ఎన్.రిషికాంత్, ప్రిన్సిపాల్స్ ఎం.భవానీ, బోర్డు సభ్యుడు రాఘవయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు. వినూత్న బోధనా విధానం ద్వారా నిరంతరం అధ్యయనం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైన వృత్తి అని, గురువు నిత్య విద్యార్థిగా ఉండాలన్నారు. అధ్యాపకులు ప్రతిభావంతమైన బోధన విద్యార్థులను ఆకట్టుకునే విధంగా ఉండాలని, ముఖ్యంగా వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు ప్రేరణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. బోధనలో కొత్తదనం కోసం ప్రతి అధ్యాపకుడు కృషి చేయాలన్నారు.

## కాంగ్రెస్ పురోభివృద్ధికి విశేషంగా కృషి చేసిన వ్యక్తి రోషల్‌లాల్ అగర్వాల్

చిక్కడపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త: గత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం విశేషంగా కృషి చేసిన వ్యక్తి రోషనలాల్ అగర్వాల్ అని మాజీ ఎంపి, టిపిసిసి వర్కింగ్‌ప్రెసిడెంట్ ఎం.అంజన్‌కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రోషన్‌లాల్ అగర్వాల్ సంస్మరణ కార్యక్రమం చిక్కడపల్లిలోని కరోనా లేన్‌లోని ఆయన నివాసంలో కుటుంబ సభ్యులు మహేష్‌కుమార్, సురేశ్‌కుమార్ ఆధ్వర్యంలో వివరించారు. మధ్యాహ్నం ఒంటి గంటకు జరిగే ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి ఎం.అంజన్‌కుమార్‌యాదవ్, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.అనీల్‌కుమార్‌యాదవ్‌తో పాటు రాష్ట్ర, జిల్లా, నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొంటారన్నారు.

# చార్మినార్ మహదేవ్ మందిరం రహదారిలో చెత్త కుప్పలు



చార్మినార్, ఆగస్టు 8 ప్రభాతవార్త : చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరం రహదారిలో చెత్త కుప్పలు పేరుకు పోవటంతో మందిరానికి వచ్చే భక్తులు తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారు. ఈ రహదారిలో నిత్యం వందలాది మంది ప్రజలు పలు రకాల పనులపై ప్రయాణం చేస్తుంటారు. చెత్త కుప్పలు నుంచి విపరీతమైన దుర్గంధం వ్యాపించటంతో ఎప్పుడు ఏ రోగం వస్తుందోనని ప్రజలు భయపడుతున్నారు.చార్మినార్‌కు అతి దగ్గరలో శ్రీ మహాదేవ్ మందిరం ఉంది.చాలా పురాతనమైన మందిరం కావటంతో ప్రతీ రోజు జంట నగరాలలోని పలు ప్రాంతాలు నుంచి మందిరానికి పూజలు నిర్వహించటానికి వస్తుంటారు.మందిరంకు వెళ్లె రహదారిలో వద్ద చెత్త కుప్పలు పేరుకు పోయినప్పటికి జిహెచ్ఎంసికి చెందిన పారిశుద్ధ్య విభాగం అధికారులు పట్టించుకోవటం లేదని ప్రజలు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు.చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరం ప్రధాన ద్వారంకు అతి దగ్గరలో చెత్త చెదారం నిల్వ ఉంది. ప్రతీ రోజు స క్రమంగా పారిశుధ్య పనులు ఈ రహదారిలో జరగటం లేదు.మందిరానికి వచ్చిన భక్తులు పూజలు నిర్వహించిన అనంతరం చెత్త కుప్పలు ప్రక్క నుంచి వెళ్తున్న సమయంలో దుర్గంధాన్ని భరించలేక నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరానికి వెళ్లె రహదారిలో ప్రతీ రోజు పారిశుద్ధ్య పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## అక్రమ పార్కింగ్‌లపై చర్యలు చేపట్టండి



టిఎస్ఐఐసి మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న లక్ష్మీనారాయణ

జీడిమెట్ల, ఆగస్టు 8 ప్రభాతవార్త : జీడిమెట్ల డిపో నుండి ఎస్సార్‌నాయక్‌నగర్, అపూరుపకాలనీకి వెళ్ళే ప్రధాన రహదారిలో అక్రమ పార్కింగ్‌లను నిలువరించాలని కోరుతూ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ మంగళవారం టిఎస్ఐఐసి మేనేజర్ విజయ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డిలను వారి కార్యాలయాల్లో కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఎస్ఐఐసి వారు ట్రక్కులు, కంటెనర్లు పార్కు చేయడానికి స్థలం కేటాయించినప్పటికి ప్రధానరహదారిని ఆక్రమించి ఇష్టానుసారంగా పార్కింగ్‌లు చేస్తున్నారన్నారు. దొంగతనాలు, సెల్‌ఫోన్‌లు లాక్కొని వెళ్ళిన సందర్భాలు ఉన్నాయన్నారు. అధికారులు స్పందించి రోడ్లను ఆక్రమిస్తూ అడ్డదిడ్డంగా పార్కింగ్‌లకు పాల్పడుతున్న వాహనదారులపై చర్యలు తీసుకొని అక్రమ పార్కింగ్‌లకు అడ్డకట్ట వేయాలని కోరారు.

## షాహినాయత్‌గంజ్ ఇన్‌స్పెక్టర్‌గా నాగం రవీందర్



బేగంబజార్, ఆగస్టు 8 ప్రభాత వార్త: శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని షాహినాయత్ గంజ్ పోలీస్‌స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగం రవీందర్ కోరారు. ఇక్కడ సిఐగా కొనసాగిన అజయ్‌కుమార్‌ను టాస్క్‌ఫోర్స్‌కు నగర పోలీసు కమీషనర్ సి.వి.ఆనంద్ బదిలీ చేశారు.స్పెషల్ బ్రాంచ్‌లో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన నాగం రవీందర్‌ను షాహినాయత్ గంజ్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా నియమిస్తూ నగర పోలీసు కమీషనర్ సివి.ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు.2004 బ్యాచ్‌కు చెందిన ఎన్.రవీందర్ ఆసిఫ్‌నగర్,బంజారా హిల్స్, టాస్క్‌ఫోర్స్‌లో ఎస్ఐగా విధులను నిర్వహించారు. 2013 సంవత్సరంలో పదోన్నతి పొంది నిజామాబాద్, బిచ్చుకుందా,ఆసిఫ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా కొనసాగారు. ఎస్‌బి నుంచి బదిలీపై వచ్చి షాహినాయత్ గంజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎన్.రవీందర్ పదవి భాధ్యతలు చేపట్టారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. శాంతిభద్రతలను విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఫ్రెండ్లీ పోలీసు,కమ్యూనిటి పోలీసు నినాదంతో శాంతి భద్రతలను కాపాడేందుకు గాను కుల మతాలకు అతీతకంగా పోలీసులకు సహకరించాలని కోరారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

కొంపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మంగళవారం ఎమ్మెల్యే వివేకానంద్‌ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. నగరపాలక సంస్థలో వివిధ విభాగాల్లో స్వీపర్లు, ఎలక్ట్రీషియన్లు, పంప్ ఆపరేటర్లు, సూపర్‌వైజర్లు, బిల్‌కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లు, ఇతరులతో కలిపి మొత్తంగా 464 సిబ్బంది పనిచేస్తున్నారని, సిబ్బంది అందరికి వేతనాలు పెంచడంతో పాటు రెగ్యూలర్ చేయుటకు సహకరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం కెసిఆర్ తెలంగాణ ఆవిర్భవించిన తరువాత రాష్ట్ర సాధనలో పనిచేసిన అన్ని శాఖల కృషి గుర్తించారన్నారు. కరోనా వంటి విపత్కరమైన పరిస్థితులలో మున్సిపల్ ఉద్యోగుల సేవలు మరువలేనివన్నారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల దృష్టికి మీ సమస్యను తీసుకెళ్ళి వీలైనంత త్వరితంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సాయి, సంతోష్, దుర్గేశ్, లక్ష్మణ్, విజయ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమం ప్రతి ఇంటికి చేరాలి



మధురానగర్‌లో బిజెపి బూత్ స్థాయి సమావేశంలో పాల్గొన్న సీనియర్ బిజెపి నాయకురాలు జూటూరి కీర్తిరెడ్డి

యూసుఫ్ గూడ, ఆగస్టు 8, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా నాయకులు కార్యకర్తలు కృషిచేయాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకురాలు జూటూరు కీర్తిరెడ్డి అన్నారు. మంగళవారం వెంగళరావునగర్ డివిజన్ పరిదిలోని మధురానగర్‌లో 108,111 బూత్ అధ్యక్షురాలు రజిని, ఆనంద్‌దుర్గ ఆధ్వర్యంలో జరిగిన బూత్ స్థాయి కమిటి సమావేశంలో ఆమె పాల్గొన్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో బూత్ కమిటి సమావేశాలు ఏర్పాటు చేస్తామని పేర్కొ న్నారు. ఈకార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కార్యదర్శి సుప్రియ గౌడ్, బూత్ కార్యదర్శి వరలక్ష్మి, మధురానగర్ మహిళా మోర్చ నాయకురాలు గీత, తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో పద్మశాలీ భవన నిర్మాణానికి కట్టుబడి ఉంటాం: ఎంఎల్ఎ కె.పి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, ఆగస్టు8 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోవర్గ పద్మశాలీలకు రు.లు.25లక్షల వ్యయంతో పద్మశాలీ భవణ నిర్మాణానికి కట్టుబడి వున్నామని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ హామీఇచ్చారు. చింతల్‌డివిజన్ పట్వారీ ఎక్లేవ్ కాలనీలో పద్మాశాలీ సంఘ అధ్యక్షులు బేతిగోపాల్ నివాసం వద్ద జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కార్పొరేటర్లు రావుల శేషగిరిరావు, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు గుడిమెట్ల సురేశ్‌రెడ్డి, మహ్మద్‌రఫీలతో కలిసి ఆయన మాట్లాడారు. తాను మొదటిసారిగా గెలిచిన వెంటనే పద్మశాలీలకు భవననిర్మాణానికి హామీఇచ్చానని స్థలాభావంతో అది నెరవేరలేదని ఆవేదన వ్యక్తంచేశారు. సంఘ అధ్యక్షులు బేతిగోపాల్ మాట్లాడుతూ సంఘ అభ్యున్నతికి సహాయ, సహకారాలు అవసరమని విజ్ఞప్తిచేశారు.



సిఐకి వినతిపత్రం అందజేస్తున్న కార్పోరేటర్

## ఈవ్ టీజింగ్ పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్**

ఫిల్మ్‌నగర్, ఆగస్టు 8, ప్రభాతవార్త : ఈవ్ టీజింగ్ పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ జూబ్లీహిల్స్ సిఐని కోరారు. ఫిల్మ్‌నగర్‌లోని గవర్నమెంట్ రౌండ్ టేబుల్ హై స్కూల్ వద్ద మధ్యాహ్నం స్కూల్ విడిచే సమయంలో విద్యార్థినులు ఈవ్ టీజింగ్‌కి గురవుతున్నారని జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ మంగళవారం ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో సిఐ రామకృష్ణకు ఇచ్చిన పిర్యాదు పత్రంలో ఫిర్యాదు చేశారు. దీంతో విద్యార్థులు మానసికంగా ఇబ్బంది పడుతున్నారని, కావున స్కూల్ విడిచే సమయంలో స్కూల్ వద్ద పోలీస్ రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని హెడ్ మాస్టర్ కృష్ణారెడ్డితో కార్పొరేటర్ కలిసి సిఐ రామకృష్ణకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ మాట్లాడుతూఈవ్ టీజింగ్‌కు పాల్పడేవారిపూ కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థినిలకు తగిన రక్షణ కల్పిస్తామని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు మారెమ్మ, శేఖర్, అబ్దుల్‌ఘని, ఎల్లయ్య, ఆంధ్రశ్రీను, పీటర్, హనీఫ్, రహీమ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోను కంటోన్మెంట్ అభివృద్ధి : రామక్రిష్ణ



2వ వార్డులో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు రామక్రిష్ణ తదితరులు

కంటోన్మెంట్,ఆగస్టు 8 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ నిధులతోనే కంటోన్మెంట్ బోర్డులో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని సివిలియన్ నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ తెలిపారు. మంగళవారం 2వ వార్డులోని రసూల్‌పురా, 105 గల్లీ,ఇందిరమ్మ నగర్, శివాజీ నగర్‌లలో లక్షలాది రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న సీసీరోడ్లు,భూగర్భ డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్.కె. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో కంటోన్మెంట్ అసెంబ్లీ ప్రాంతంపై సిఎం కేసిఆర్ సవతి ప్రేమ చూపుతున్నారన్నారు. కంటోన్మెంట్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాధారపు అశోక్, అభిషేక్,రవి, రామాంజనేయులు, మల్లేశ్, జగన్, ప్రశాంత్,లక్ష్మణ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగు పనులు పూర్తి చేయాలి



జోనల్ కమీషనర్ వెంకటేశ్వర్లును కలిసి వినతి పత్రం అందచేస్తున్న బిజెపి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా

గన్‌ఫౌండ్రి,ఆగస్టు 8ప్రభాతవార్త: గన్‌ఫౌండ్రి డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఉన్నటువంటి పనులు వెంటనే పూర్తి చేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని జోనల్ కమీషనర్ వెంకటేశ్వర్లును కలిసి డివిజన్ బిజెపి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా కోరారు.ఈమేరకు పెండింగ్‌లో ఉన్న పనులపై వినతి పత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో గతంలో రోడ్ల విషయంలో కమ్యూనిటిహాల్,రెన్యువేషన్,అంగన్‌వాడి కేంద్రాలు,స్ట్రీట్‌లైట్ల సంబంధించిన సమస్యలు క్రీడలకు సంబంధించిన విషయాలు అదే విధంగా గన్‌ఫౌండ్రి బస్తీలో ఈనెల 27వ తేదిన శ్రావణ మాసం బోనాలు సమయంలో దేవాలయాల వద్ద పరిశుభ్రంగా ఉంచాలని, రోడ్లు,ప్యాచ్‌వర్క్ ,స్ట్రీట్‌లైట్స్,రిపైర్స్,ఫోకస్ లైట్లను ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు జోనల్ కమీషనర్ వెంకటేశ్వర్లు కూడా పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఉజ్వల, అంజయ్య

## ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన అధికారులు

**పుల్కల్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** మండలంలోని శివంపేట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను మంగళవారం అధికారులు పర్యవేక్షించారు. పుల్కల్, చౌటకూరు మండలాల్లోని ఆయా గ్రామాల్లోని పాఠశాలల ఉపాధ్యాయులకు తొలి మెట్టుపై ఇస్తున్న శిక్షణ కేంద్రాన్ని జిల్లా పరిశీలకులు ఉజ్వల, మండల విద్యాధికారి డి.అంజయ్య సందర్శించారు. విద్యాశాఖ అందచేసిన పుస్తకాలను ఉపయోగించి విద్యార్థులకు ఆంగ్ల భాష సులభంగా ఎలా నేర్పాలో ఉజ్వల వివరించారు.కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, రవికుమార్, ప్రభాకర్, సిఆర్‌పిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రామచంద్రాపురం డివిజన్‌లో బస్తీ దర్శన్



ఎస్సీ బస్తిలో బస్తి దర్శనలో పాల్గొన్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, ఆగస్టు 8, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఓల్డ్ రామచంద్రాపురంలోని పాషాకాలనీ, ఎస్సీ బస్తీ(3వ బ్లాక్)లో మంగళవారం బస్తీదర్శన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ కాలనీల్లో నెలకొన్న సమస్యలను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం డీఈ నరేందర్, ఏఈ ప్రభుతో కలిసి ప్రజలను అడిగి తెలుసుకుని (రోడ్డు విస్తరణ, రోడ్డు మధ్యలోని విద్యుత్ స్థంభాల మార్పు) ప్రత్యక్షంగా పరిశీలించారు. సమస్యలను పరిశీలించిన కార్పొరేటర్ పరిష్కారానికి చర్యలు తీకుంటామన్నారు. కార్యక్రమంలో ఊరెళ్ల యాదగిరి, చాంద్, గౌస్, రఫీక్, చిగురు శ్రీను సిఎం మల్లేష్, బంటు నర్సింహా, డప్పు యాదయ్య, ప్రసాద్, కైతలాపురం శ్రీను, బ్యాండ్ శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన బిఆర్ఎస్ నేతలు



మున్సిపల్ కమిషనర్‌ను సన్మానిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**సంగారెడ్డి, ఆగస్టు 8, ప్రభాతవార్త:** సదాశివపేట మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌రెడ్డిని 4వ వార్డు బిఆర్ఎస్ శ్రేణులు మంగళవారం ఘనంగా సన్మానించారు.ఎండి ఇస్మాముద్దీన్, నరేష్‌కుమార్, షేఖ్ ఫిరోజ్, చోటు బేకరి యువ నాయకుల ఆధ్వర్యంలో నాయకులు శాలువా, పూలమాలలతో కమిషనర్‌ను సన్మానించారు. వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు సబీర్, అమీర్, ఖురేషి, గఫర్, నవాద్ భాయ్, ఖలీల్, హైమద్, ప్రవీణ్, అనిల్, సోయల్, షారు, హాజీ కురేషి, రియాజ్, బాబా, యూనుస్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## 50 ఏళ్లు నిండిన రైతులకు రూ. 5 వేల పెన్షన్ అందించాలి

### -తెలంగాణ మంజీర రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు



మాట్లాడుతున్న తెలంగాణ మంజీర రైతు సమాఖ్య బాధ్యులు

**సంగారెడ్డి ఆగస్టు 8,ప్రభాతవార్త:** 50 సంవత్సరాలు పైబడిన రైతులకు ప్రభుత్వం రూ. 5 వేల పెన్షన్‌ను అందించాలని తెలంగాణ మంజీర రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం అంకెనపల్లిలో రైతులతో కలిసి పృథ్వీరాజ్ మాట్లాడుతూ గ్రామాల్లో బెల్టుషాపులను అడ్డుకోవాల్సిన అవసరం సంబంధిత అధికారులపై ఉందన్నారు. రబీపంటల విత్తనాలను రైతులకు 50 శాతం సబ్సిడీపై అందించాలని సూచించారు. ప్రభుత్వం మంజూరుచేసిన రైతుబంధు డబ్బులను బ్యాంక్‌వారు కట్టుకోకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో రైతులు పి రవీందర్, మాణయ్య, శ్రీశైలం, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన ఏఓ



రాఘవాపూర్‌లో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏఓ లావణ్య

**న్యాల్‌కల్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** రైతులు పంటలకు మందులను పిచికారి చేసే సమయం అయినందున ఫెస్టిసైడ్‌లను కొనుగోలు చేస్తారని, అందుకు డీలర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల వ్యవసాయ అధికారి ఎన్ లావణ్య పలు సూచనలు చేశారు. మంగళవారం మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో శ్రీశ్రీబసవ లింగేశ్వర ఫెస్టిసైడ్ దుకాణాన్ని వ్యవసాయ అధికారి లావణ్య పరిశీలించారు. దుకాణం నిర్వహకులు నమోదు చేసిన రికార్డులను పరిశీలించారు. ఫెస్టిసైడ్ అమ్మకాలు జరిపినప్పుటు డీలర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాధ్యతలపై సూచించారు.

## నిధుల మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**న్యాల్‌కల్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** మండలంలోని మల్గి గ్రామంలో బొంగొండేశ్వర మినీ ఫంక్షన్‌హాల్ అదనపు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుకు మంగళవారం గ్రామ సర్పంచ్ జెట్‌గొండ మారుతి, ఎంపిటిసి శివానంద శ్రీపతి, బిఆర్ఎస్ నాయకులు నగేష్, రాకేష్‌లు వినతి పత్రం అందచేశారు. నిధుల మంజూరుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ మారుతి పేర్కొన్నారు.



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందచేస్తున్న దృశ్యం

# సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం తెలంగాణ

### ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**సంగారెడ్డి, ఆగస్టు 8 ప్రభాతవార్త:** తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో 2900 మందికి పెన్షనర్లకు, 290 మంది దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 3 వేల నుంచి రూ.4వేలు పెంపు పెన్షన్ పత్రాలను ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చినమాట ప్రకారం దివ్యాంగులకు నెలకు రూ.4వేలు వెంటనే అమల్లోకి తెరాస ప్రభుత్వం తెచ్చిందన్నారు. కులమత బేధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రుబినా నజీబ్, వైస్‌చైర్మన్ పరశురాం, కౌన్సిలర్లు మజీద్, సంధ్యారాణి రామకృష్ణ, నర్సింలు, కో ఆప్షన్ సభ్యులు అంబదాస్, మాజీ ఎంపీటీసీ ముజమ్మిల్, మున్సిపల్ మైనార్టీ అధ్యక్షులు గౌస్ చిస్తి, మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, నాయకులు కొమ్ము శేఖర్,సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

**కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ లోకి చేరిక...**

నారాయణఖేడ్ మండలం హంగిర్గా కె గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు తెరాస ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరారు. మంగళవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పారీలో చేరిన వారికి ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీలో చేరినవారు వార్డు సభ్యులు తులసీరాం, ఎం.రాజు, నాయకులు బిక్కునాయక్, ప్రకాష్, సంజీవ్, పీరప్ప, ఏసప్ప, నవీన్, సోనాలి, టి.సుక్కు్క, తుకారాం, శ్యామ్‌దాస్, మోతిరాం, నగేష్, శివరాం, తిప్పన్న, కంటెప్ప, తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



అల్గోల్‌లో గడప గడపకు కాంగ్రెస్ నిర్వహిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

## అల్గోల్‌లో గడప గడపకు కాంగ్రెస్

**జహీరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** మండలంలోని అల్గోల్ గ్రామంలో మంగళవారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ఆయా వార్డులలో నాయకులు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ కరపత్రాలను పంపిణి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలను, చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. రైతులకు ఏక కాలంలో 2 లక్షల రూపాయల పంట రుణాలను మాఫీ చేస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టారు. వితంతులకు, వృద్దులకు 4వేల రూపాయల పెన్షన్‌ను అందచేస్తామన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు 15వేల రూపాయలను అందిస్తామని, ఉపాధి హామి కూలీలకు ఏడాదికి 12వేల రూపాయలను అందిస్తామన్నారు. నిరుద్యోగ సమస్య నివారణకు మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## పరిశ్రమ తెరిపించే వరకు పోరాటం ఆగదు

### -రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నాయకులు



మాట్లాడుతున్న అఖిల పక్ష రైతు నాయకులు

**జహీరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** చెరుకురైతుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు తమ పోరాటాన్ని ఆపేదే లేదని అఖిల పక్ష నాయకులు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ చెరుకు రైతులు ఎదుర్కొంటున్న పాట్లను పరిష్కరించే వరకు పోరాటాలు ఆపేదే లేదని హెచ్చరించారు. రైతులకు చెల్లించాల్సిన బకాయిలు, కర్మికులకు అందాల్సిన జాతాలు అందే వరకు, కర్మాగారంలో చెరుకు క్రషింగ్‌ను ప్రారంభించే వరకు ఉద్యమాలు చేసేందు తగ్గేదేలే అని నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పి నరసింహారెడ్డి, మొగుడంపల్లి ఆశప్ప, సిద్దూరావణ్, నియోజకవర్గంలోని ఆయా గ్రామాల చెరుకు రైతులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపికను గ్రామసభల్లోనే ఎంపిక చేయాలి

**చేర్యాల, ఆగస్టు 8, ప్రభాతవార్త :** గృహలక్ష్మి పథకం లబ్ధిదారులను గ్రామసభల్లోనే ఎంపిక చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కార్యాలయ సిబ్బంది రవీందర్‌కు వినతి పత్రం అందించారు. అనంతరం వ్యకాస సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకటమావో మాట్లాడుతూ ప్రభుత్వం అందించే డబుల్ బెడ్‌రూం గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఎంపిక గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి సంబంధిత అధికారుల సమక్షంలోనే ఎంపిక చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకులు వారి ఇష్టారాజ్యంగా అనర్హులను ఎంపికచేసి అసలైన అర్హులకు పథకాలు అందకుండా చేస్తారని తెలిపారు. ప్రభుత్వ పథకాలు పేదలకందాలంటే గృహలక్ష్మి పథకాలను గ్రామసభలు నిర్వహించి ఎంపిక చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి గెర్రె శ్రీనివాస్, చిలుక యాదగిరి, సిపిఎం మండల కమిటి సభ్యుడు దర్శనం రమేష్, మల్లేశం, సీత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పంటల సాగులో రైతులకు అవగాహన

**మనూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ఎస్‌బిఐ ఫౌండేషన్, భవిష్య భారత్ ఆధ్వర్యంలో మంగళవారం పంటల సాగులో తీసుకోవాల్సిన మేళకువలపై రైతులకు అవగాహన కల్పించారు. ఎస్‌బిఐ ఫౌండేషన్, భవిష్య భారత్ వారు మండలంలోని 5 గ్రామాలను (ధన్వార్, ఇస్లాంపూర్, ఉసిరికెపల్లి, తుమ్నూర్, ముగ్తుంపూర్) దత్తత తీసుకున్న సందర్భంగా పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మండలంలోని రాయిపల్లి గ్రామంలోని రైతు వేదికలో ఆయా గ్రామాల రైతులకు పంటల సాగులో మేళకువలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శిక్షకులు రమేష్, వ్యవసాయ శాస్త్రవేత్త, ఏఈఓ ప్రవీణ్, సర్పంచ్ రాజేందర్, భవిష్య భారత్ సిబ్బంది అజయ్, చంద్రకళ, రైతులు పాల్గొన్నారు.



బిజెవైఎం మండల అధ్యక్షుడికి నియామకపత్రం అందచేస్తున్న దృశ్యం

## బిజెవైఎం మండల అధ్యక్షుడిగా హన్మంత్

**సంగారెడ్డి ఆగస్టు 8, ప్రభాతవార్త:** బిజెవైఎం నాగల్‌గిద్ద మండల అధ్యక్షులుగా హన్మంతను మంగళవారం నియమిస్తూ నియామకపత్రాన్ని అందచేశారు. హన్మంత్‌ను మండల అధ్యక్షులుగా నియమిస్తూ నియోజకవర్గ ఇంచార్జి రవికుమార్ ముదిరాజ్ నియామక పత్రాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిజెవైఎం ఉపాధ్యక్షులు వైజనాథ్‌పాటిల్, ప్రధాన కార్యదర్శి ఎస్ హన్మంత్, నాయకులు పాల్గొన్నారు.

## నేడు సిద్దిపేట ప్రభుత్వ బాలికల సమీకృత విద్యా సౌధం ప్రారంభం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల, కాలేజీ మంత్రి హరీష్‌రావు ప్రత్యేక చొరవతో రూపురేఖలు మారిపోయాయి.రూ.3కోట్ల సిఎస్ఆర్ నిధులతో సిద్దిపేట ప్రభుత్వ బాలికల పాఠశాల, కళాశాలను మోడల్‌గా తీర్చిద్దిదారు. కార్పొరేట్‌ను తలపించేలా కొత్త హంగులతో నిర్మాణం చేసిన పాఠశాల, కళాశాలను హరీష్‌రావు ఈనెల 9న ప్రారంభానికి సిద్ధం చేశారు. ఒక వైపు విద్యా, మరోవైపు క్రీడా సదుపాయాలు కల్పిస్తూ అద్భుతంగా నిర్మాణాలు చేపట్టారు. రూ. 3 కోట్లతో అధునిక నిర్మాణలు, క్రీడ సదుపాయాలు ఏర్పాటు చేశారు. అహ్లాదరకమైన పార్కు, క్రీడా సౌరభం..విద్యా సౌధం ఉట్టిపడేలా ప్రణాళికబద్ధంగా నిర్మాణాలు చేపట్టి పూర్తి చేశారు. కార్పోరేట్ లేక కాన్వెంట్ కళాశాల అనే విధంగా తీర్చిదిద్దారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అథ్లెటిక్ ట్రాక్‌ను ఏర్పాటు చేశారు. వాలీబాల్, ఫుట్‌బాల్ అటలు అడేందుకు వీలుగా రన్నింగ్ ట్రాక్ మధ్యలో గ్రీన్ టర్ఫ్‌తో అద్భుతమైన మైదానాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాల అవరణలో మోడల్ కిచెన్, భోజనశాల,మోడల్ టాయిలెట్స్,అదనపు తరగతులు, సమావేశాలకు చక్కటి వేదికతో తీర్చిదిద్దారు. రాష్ట్రంలోనే పాఠశాల క్రీడా మైదానం మోడల్‌గా మారనుంది.

## నూతన ఎస్ఐకి సన్మానం



నూతన ఎస్ఐని సన్మానిస్తున్న టిఎమ్మార్పీఎస్ నాయకులు

**సిద్దిపేట రూరల్(చిన్నకోడూరు), ఆగస్టు 8, ప్రభాతవార్త :** చిన్నకోడూరు ఎస్ఐగా ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సుభాష్‌గౌడ్‌ను టిఎస్.ఎమ్మార్పీఎస్ జిల్లాఅధ్యక్షులు కె.పర్శరాములు, మండల టిఎస్.ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బబ్బురు కనకయ్య(ఏసు)లు మంగళవారం పోలీసు స్టేషన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుభాష్‌గౌడ్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో టిఎస్.ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు దశరథం,రాజుబాబు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించిన గాలి అనిల్‌కుమార్

**వెల్దుర్తి, ఆగస్టు8 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మాసాయిపేటలోని రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇంచార్జి గాలి అనిల్‌కుమార్, టీపీసీసీ అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్, కార్యదర్శి రవీందర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా సందర్భంగా రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఇటీవల భార్య భర్తలు ఇద్దరూ ఆత్మహత్యకు పాల్పడగా ముగ్గురు చిన్నారులు అనాథలైన విషయం తెలుసుకుని వారి వద్దకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాథలైన ముగ్గురు పిల్లల చదువులు కాంగ్రెస్‌పార్టీ చూసుకుంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్‌రెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట పట్టణంలోని 33 11 కేవి విద్యుత్తు ఉపకేంద్రం మరమ్మత్తులో భాగంగా బుధవారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్తు శాఖ ఏఈ సతీష్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటలవరకు పారిశ్రామికవాడ, రుద్రారం, కామారం, చందంపేట గ్రామాలలో విద్యుత్తు సరఫరా నిలిచిపోతుందని, వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

# రాజ్యాధికారమే బిసి సమాజ్ ధ్యేయం : సూర్యారావు

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 8 ప్రభాతవార్త:** బీసీలను ఒకతాటిపైకి తీసుకురావడానికి మంగళవారం బీసీ సమాజ్ ఆధ్వర్యంలో మెదక్‌లోని ప్రగతి స్కూల్‌లో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా బీసీ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సంగెపు సూర్యారావు హాజరు కాగా బీసీల సంఘటితం గురించి మాట్లాడుతూ రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడిన బీసీ కులానికి ప్రతి ఎన్నికల్లో అన్యాయం జరుగుతూ వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అధిక సంఖ్యలో బీసీలు ఉన్నందున మెదక్ అసెంబ్లీ స్థానం బీసీకులానికి చెందినవారికి దక్కాలని వివిధ కుల నాయకులతో చర్చించారు. బీసీ వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేస్తే వచ్చే ఎన్నికల్లో మంచి ఫలితం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భావితరాల కోసం రాజకీయపరంగా బీసీ నాయకులు ఎదిగితే మన సమాజానికి, సంఘానికి మేలు జరుగుతుందన్నారు. చాలా తక్కువ సంఖ్యలో ఉండే రెడ్లు, వెలమలు రాష్ట్రాన్ని ఏలుతున్నారని, వారి కింద ఎక్కువ జనాభా ఉండే మనం ఇక నుంచి పని చేయాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం కల్పించిన హక్కుతో ఓటును నిజాయితీగా బీసీ సమాజ్ పార్టీ నిలబెట్టిన నాయకుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు విద్యా వెంకట్, ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహాచారి, మేరు సంఘం నాయకులు కృష్ణమూర్తి, వెంకటేష్, ముదిరాజ్ సంఘం నర్సింలు, వీర ముష్టి సంఘం నాయకులు సంతోష్, నరేందర్‌గౌడ్, పద్మశాలి సంఘం శ్రీనివాస్‌తో పాటు దాదాపు 20 కులాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంగెపు సూర్యారావు



కేతకి ఆలయంలో హుండీని లెక్కిస్తున్న దృశ్యం

## సంగమేశ్వరుడి ఆదాయం రూ. 20 లక్షలు

**ఝరాసంగం, ఆగస్టు 8, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీకేతకి సంగమేశ్వర ఆలయ హుండీని మంగళవారం లెక్కించారు. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి చేరుకుని దైవదర్శనం చేసుకున్న భక్తులు (56 రోజులు) తమ మొక్కుబడిలో భాగంగా అందచేసిన కానుకలు 19లక్షల 94వేల 739 రూపాయలు సమకూరినట్లు ఆలయ ఇఓ శశిదర్ ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశంలు తెలిపారు. మంగళవారం అధికారుల, పోలీసుల, సిసి కెమెరాల నీడలో హుండీని లెక్కించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు లక్ష్మయ్య, నారాయణరరెడ్డి, మల్లికార్జున్ పాటిల్, సంగన్న ముదిరాజ్, ఎంపి నాగేష్, రాజరాజేశ్వరి సేవా సమితి రికార్డు అసిస్టెంట్ కె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్లకు హెచ్‌బిఎన్‌సి కిట్ల పంపిణీ

**న్యాల్‌కల్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 21 మంది ఆశావర్కర్లకు మంగళవారం హోమ్ బేస్ నియోనియోట కిట్(హెచ్‌బిఎన్‌సి)లను డాక్టర్ శ్వేతప్రియ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మించిన చిన్నారుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకునేందుకు ఆశా వర్కర్లకు కిట్‌లను అందచేయడం జరిగిందన్నారు. చిన్నారి ఆరోగ్యాని పరీక్షించేందుకు కిట్‌లో సామాగ్రి అందుబాటులో ఉంటుందన్నారు. ఇదిలా ఉండగా ఆసుపత్రి పరిధిలోని మిర్జాపూర్(ఎన్) గ్రామంలో మంగళవారం నిర్వహించిన మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. ఆసుపత్రి పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రతి బుధవాం, శనివారం నిర్వహించే నెలసూదుల కార్యక్రమంలో టీకాలు వేసుకోని వారికోసం మిషన్ ఇంద్రధనస్సును ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబరు మాసాల్లో ఆయా గ్రామాల్లో నిర్వహిస్తామని, గ్రామంలో కార్యక్రమం నిర్వహించే ఒకరోజు ముందు టాంటాం చేస్తామని, ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శ్వేతప్రియ సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మార్త, ఆసుపత్రి సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాంల అందజేత

**మునిపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త:** పాఠశాలలో విద్యా ప్రమాణాల మెరుగుకు దాతల సహకారం మరవలేనిదని మండల విద్యాధికారి దశరథ్ పేర్కొన్నారు. మండలంలోని మల్లారెడ్డిపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ శివజ్యోతి భర్త బస్వరాజు జ్ఞాపకార్థం స్పోర్ట్ యూనిఫాంలను, గ్రామానికి చెందిన బాలరాజు అందచేసిన టై బెల్టులను ఎంఈఓ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ దశరథ్ పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ శివజ్యోతి, ఉప సర్పంచ్ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, పంచాయితీ కార్యదర్శి వీరేశం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మితో పేదల ఇంట్లో సంబరాలు : కార్పొరేటర్

**రామచంద్రాపుం, ఆగస్టు 8, ప్రభాతవార్త:** కళ్యాణ లక్ష్మి పథకంలో పేదల ఇంట్లో సంతోషాలు నెలకొంటున్నాయని భారతీనగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని 22 మంది లబ్ధిదారులకు కార్పొరేటర్ చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలోనే మరే రాష్ట్రంలో అమలు కావడం లేదన్నారు. ఈ సందర్భంగా ఈవిఎం మిషన్‌పై ప్రజలకు కార్పొరేటర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీకమిషనర్ సురేష్, మాజీ కార్పొరేటర్, నాయకులు తొంట అంజయ్య, కుమార్‌గౌడ్, మోహన్ రెడ్డి, మహిళా సంఘాల నాయకులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

**న్యాల్‌కల్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** 1వ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అన్న ప్రాసన, సీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అనితకుమారి మాట్లాడుతూ బిడ్డ పుట్టగానే విధిగా ముర్రిపాలను తాగించా లని, అప్పుడే బిడ్డ ఆరోగ్యంగా ఉండటంతో పాటు వ్యాధి నిరోధకశక్తి పెరుగు తుందన్నారు. బిడ్డ ఆరుమాసాల వరకు తల్లి పాలనే తాపాలని, ఆరు మాసాల నుంచి 2 సంవత్సరాల వరకు ప్రత్యామ్నాయ ఆహారంతో పాటు తల్లిపాలను సైతం తాపాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు పద్మ, జగదీశ్వరి, అంజమ్మ, గర్బిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## 10వ తేదీలోగా గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

### అందోలు-జోగిపేట మున్సిపల్ కమిషనర్ తిరుపతి

**జోగిపేట,ఆగస్టు 8,ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన గృహలక్ష్మీ పథకం కోసం అర్హులైనవారు ఈనెల 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని అందోలు-జోగిపేట మున్సిపల్ కమిషనర్ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్‌కార్డు, ఇంటిస్థలం పత్రాలు, బ్యాంకు అకౌంట్ జిరాక్సు, రేషన్‌కార్డు, కులము, ఆదాయం తదితర సర్టిఫికేట్ల జిరాక్సులను దరఖాస్తుకు జోడించి, రెండు ఫోటోలు పెట్టి దరఖాస్తు చేయాలని తెలిపారు. ఈ నెల 10వ తేదీ సాయంత్రంలోపు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చుని ఆయన పేర్కొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్యూరిఫై యూనిట్ బహూకరణ

**జోగిపేట, ఆగస్టు 8,ప్రభాతవార్త:** జోగిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఇటీవల రెగ్యులరైజ్ అయిన లెక్చరర్లు ప్యూరిఫై యూనిట్‌ను అందచేశారు. కొన్ని సంవత్సరాలుగా ఈ కళాశాలలో పనిచేస్తూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు ఇటీవలే రెగ్యులరైజ్ అయిన సందర్భంగా, రెగ్యులరైజ్ అయిన లెక్చరర్లు కళాశాల విద్యార్థులకోసం ఈ ప్యూరిఫై యూనిట్‌ను అందచేశారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు శ్రావన్, మల్లేశం, విఠల్, శ్రీనివాస్, గోవర్ధన్‌రెడ్డి, అనితలతోపాటు ప్రిన్సిపల్ రజిత పాల్గొన్నారు.

## కమీషన్ పెంచినందుకు సిఎంకు కృతజ్ఞతలు

### -రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్

**కొల్చారం, ఆగస్టు 8ప్రభాతవార్త:** రేషన్ డీలర్ల కమీషన్‌ను పెంచినందుకు సిఎం కెసిఆర్‌కు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆనంద్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న రేషన్ డీలర్ల కలను సిఎం కేసీఆర్ నెరవేర్చారన్నారు. రేషన్ డీలర్ల కమీషన్ రూ. 70 ఉండగా రూ. 140 పెంచడంతో రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రులు హరీష్‌రావు, గంగుల కమలాకర్, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి జరిపిన చర్చల్లో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రూ. 70 ఉన్న కమీషన్‌ను రూ. 140 రూపాయలకు పెంచారు. అంతేకాకుండా డీలర్లకు ఆరోగ్యకార్డులు జారీచేసి రూ.5 లక్షలవరకు ఉచితంగా వైద్యం అందించనున్నట్లే పేర్కొన్నారు. కరోనాతో చనిపోయిన డీలర్ల స్థానంలో వారసత్వంగా కుటుంబ సభ్యులకు డీలర్ షిప్ ఇవ్వాలని ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ నిర్ణయం తీసుకున్నారన్నారు. రేషన్ డీలర్లకు కమీషన్ పెంచినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, గౌరవ అధ్యక్షులు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## సర్వీస్, కేబుల్ వైర్లు చోరీ చేస్తున్నారు

**కొల్చారం, ఆగస్టు 8 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఏటిగడ్డ మాందాపూర్ గ్రామ శివారులోని పంట పొలాల వద్ద బోరు మోటార్ల నుండి సర్వీస్, కేబుల్ వైర్లను గుర్తు తెలియని దండగులు దొంగిలిస్తున్నారని గ్రామ రైతులు మంగళవారం కొల్చారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు విలేకరులతో మాట్లాడుతూ గత మూడు రోజుల్లో మాందాపూర్ గ్రామానికి చెందిన 24 మంది రైతుల మోటార్ల వద్ద నుండి సుమారు రెండు లక్షల రూపాయల విలువ చేసే సర్వీస్, కేబుల్ వైర్లను దొంగిలించారని తెలిపారు.కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రైతులు